# గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం
## దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 25

**మంథని:**



తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ సెట్)- 2026 ద్వారా 2026-2027 వచ్చే విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లుగా పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి వుటూరి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 25 చివరి తేదని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని ఆయన వివరించారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష ద్వారా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, జనరల్ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటామన్నారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో రాష్ట్రస్థాయి మెరిట్ ఆధారంగా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దగ్గర్లోని మీసేవ, ఇంటర్ నెట్ కేంద్రాలను సంప్రదించవలసిందిగా ఆయన సూచించారు. ఒక విద్యార్థి ఒక ఫోన్ నెంబర్ మీద మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. దరఖాస్తు చేసుకునే సమయంలో అభ్యర్థి ఫోటో, సంతకం, అభ్యర్థి కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు, గత సంవత్సరం స్టడీ సర్టిఫికెట్, దరఖాస్తు రుసుం 100 రూపాయలుగా ఉంటుందని ఆయన వివరించారు.

# సిద్దిపేటలో ట్రాన్స్జెండర్లకు 'మైత్రి చికిత్స' పేరిట వైద్య శిబిరం

**వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 20:**



సిద్దిపేట జిల్లా కేంద్రంలో నివసిస్తున్న ట్రాన్స్జెండర్లకు 'మైత్రి చికిత్స' పేరిట వైద్యం అందిస్తున్నట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాల డా. దేశం తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ విమల థామస్, సూపరింటెండెంట్ సంగీత, డా. సదానందం ఆదేశాల మేరకు మంగళవారం ఇందిరమ్మ కాలనిలో ట్రాన్స్జెండర్లు నివసిస్తున్న ప్రాంతంలోనే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దాదాపు 200 మంది ట్రాన్స్జెండర్లకు రక్త పరీక్షలతో పాటు లివర్ ఫంక్షన్ టెస్టులు తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. దేశం మాట్లాడు తూ, ట్రాన్స్జెండర్లను సమాజంలో చిన్న చూపుతో చూస్తున్న పరిస్థితి ఉందని, దీంతో వారు ఆత్మన్యూనతతో ఆసుపత్రులకు వచ్చి చికిత్స తీసుకోవడానికి వెనుకాడుతున్నారని తెలిపారు. అందుకే వారి కోసం ప్రత్యేకంగా వారి నివాసాల వద్దే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి వైద్య విద్యార్థి ఐదుగురు ట్రాన్స్జెండర్లను దత్తత తీసుకొని నిరంతర వైద్యం అందిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా ట్రాన్స్జెండర్ సంఘం అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ, సమాజంలో తాము ఎదుర్కొంటున్న వివక్ష మధ్య ఇలాంటి కార్యక్రమాలు తమపై విశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. సిద్దిపేటలోని దాదాపు 200 మంది ట్రాన్స్జెండర్లకు ఒకేసారి వైద్య పరీక్షలు నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డా. దేశం, డా. నిహారికలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్జెండర్ సంఘం అధ్యక్షురాలు సునీతతో పాటు పలువురు ట్రాన్స్జెండర్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ శిలాఫలకం ధ్వంసం

**శిలాఫలకం కూల్చివేత కుట్రపూరితమే**

**నిందితులపై నాన్-బైలబుల్ కేసులు పెట్టాలి: బొంకురి కైలాసం**

**పెద్దపల్లి, జనవరి 20: (వుదయం ప్రతినిధి)**



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 24, 25 వార్డుల పరిధిలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై స్థానిక ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఈ భవన నిర్మాణానికి 19 లక్షల రూపాయల నిధులు మంజూరై ఉండగా,ఈ మధ్య కాలంలో కొందరు కావాలనే కుట్రపూరితంగా శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని సామాజిక కార్యకర్త బొంకురి కైలాసం మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్రోహ చర్యకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ అనేది ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని,ఇది అందరికీ అనుసంధానమైనదని, సమాజం మొత్తానికి ఉపయోగపడే ఇలాంటి ఆస్తులపై దాడులు చేయడం అమానుషమని అన్నారు.పోలీసులు వెంటనే సమగ్ర విచారణ జరిపి,చట్టం ఎవరికీ చుట్టం కాదని నిరూపించేలా నిందితులపై నాన్-బైలబుల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వాసులు బొంకురి రమేష్, మాచర్ల రమేష్, అంతర్గం శ్రీనివాస్, మాచర్ల నర్సయ్య, కుక్క సుధాకర్, బొంకురి శ్రీధర్, మాచర్ల పోచాలు, తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి..

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**పెద్దపల్లి, జనవరి 20 (వుదయం ప్రతినిధి)**




పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో 3 మున్సిపాలిటీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి-పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, అవసరమైన పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఇతర సిబ్బంది సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.4 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లో గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు అభినందనలు: జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, జనవరి 20(వుదయం ప్రతినిధి)**



కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణకోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి.ప్రశాంత్ లకు సి.ఐ.ఎస్.ఎఫ్ లో , రావనవేని స్వప్న కు బి.ఎస్.ఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ గా ఉద్యోగులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సంక్షేమం కొసం
# డబ్ల్యుజేఐ నిరంతర పోరాటం

**కరీంనగర్, జనవరి 20 (వుదయం ప్రతినిధి):**



రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుజేఐ ) పనిచేస్తున్నదని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం, రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం కరీంనగర్ లో డబ్ల్యూజెఐ నేతలను కలిశారు.ఇప్పటివరకు కొనసాగుతున్న తమ ప్రెస్ క్లబ్ లను డబ్ల్యూజేఐ అనుబంధంగా నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా డబ్ల్యూజేఐ నాయకులు అంగీకరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టులు, విద్యావేత్తల పాత్ర కీలకమన్నారు. డబ్ల్యూజేఐ కృషి వల్ల ప్రింట్ మీడియాతోపాటు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చారన్నారు. తమ యూనియన్ దీర్ఘకాలిక పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, దీనివల్ల ప్రింట్ జర్నలిస్టులతో సమానంగా డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల్లో ఐక్యత లోపించడం వల్లనే సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. డబ్ల్యూజేఐ నాయకులను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ లు ఉన్నారు.

# వైశ్య భవనంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 20:**



అభిషేకం, కుంకుమార్చన, అన్నప్రసాదం నిర్వహణసిద్దిపేట పట్టణంలోని వైశ్య భవనంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైశ్య భవనం అధ్యక్షుడు అయిత బాల రాజేశం, కోశాధికారి గంప కృష్ణమూర్తి, సెక్రటరీ పోసేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.వాసవి మాతఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో మహిళలు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# యుద్ధం కాదు.. శాంతి మార్గమే ప్రజా సంక్షేమానికి మార్గం

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 20:**



వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ ఉదంతం స్పష్టం చేస్తుంది : నంగునూరు వైశ్య సంఘ నాయకులు యుద్ధం ద్వారా కాదు, శాంతి మార్గం ద్వారానే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ ఉదంతం స్పష్టం చేస్తుందని నంగునూరు వైశ్య సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు మల్యాల భాస్కర్, ఇరుకుల్ల రాజు అన్నారు.మాఘ శుద్ధ విదియ రోజున శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకుని మంగళవారం నంగునూరులోని ఆర్య వైశ్య సంఘం కార్యాలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విష్ణువర్ధనుడు అనే రాజు కన్యకాపరమేశ్వరి మాతను వివాహం చేసుకునేందుకు దండయాత్రకు సిద్ధమైన సమయంలో, ఆమె తండ్రి కుసుమ శెట్టి 102 గోత్రికుల పెద్దలతో సమావేశమై యుద్ధాన్ని నివారించే ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ యుద్ధ భయం నెలకొనడంతో, లోక కళ్యాణం కోసం కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ చేసుకున్నారని వివరించారు.ఈ ఉదంతం ప్రపంచమంతా యుద్ధ వాతావరణం వీడి, సోదర భావంతో శాంతియుతంగా జీవించాల్సిన అవసరాన్ని చాటి చెబుతోందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, మల్యాల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలి

**ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

**రంజాన్ మాసం ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, జనవరి-20 (వుదయం ప్రతినిధి)**

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై ఆర్డిఓ బి.గంగయ్య, సురేష్ లతో కలిసి, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయా రు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకో



వాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సర ఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మస్జిద్ సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలలో 2026-2027 ప్రవేశాల పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్, తహసిల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫక్రుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం ప్రశాం తంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండలాల్లో , గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.హోటళ్లు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అద నపు కలెక్టర్ తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కార్యవర్గం నియామకం

**అధ్యక్షునిగా బత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మోదుంపురం విజయ్**

**మంథని, జనవరి 20:**



బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ లు మంగళవారం నియమించారు. మంథని మున్సిపల్ అధ్యక్షుడిగా గంగాపురి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నాయకుడు బత్తుల సత్యనారాయణ ను, ప్రధాన కార్యదర్శిగా స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్ లను వారు నియమించి నియామక పత్రాలను అందజేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బిసి కులాలన్నిటిని ఐక్యం చేసి బీసీ సంక్షేమ సంఘం పటిష్టతకు కృషి చేయాలని వారు సూచించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంతకు ముందు వీరు కుల సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వీరిని నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి నూతన కమిటీని సమావేశం నిర్వహించి ప్రకటిస్తామన్నారు. ఈ సందర్భంగా బత్తుల సత్యనారాయణ, మోదుంపురం విజయ్ కుమార్ లు మాట్లాడుతూ బీసీ కులాలన్నిటిని సంఘటితం చేసేందుకు ప్రయత్నం చేస్తామని, సంఘం ఆదేశాలను తూచా తప్పక పాటిస్తామని వారు హామీ ఇచ్చారు, తమను నియమించిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలు కుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మంథని మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగురాలే..

**మంథని జనవరి 20 (వుదయం ప్రతినిధి)**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపాలిటీపై గులాబీజెండా ఎగురాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆశావాహులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్లో మన అభ్యర్థుల గెలుపుకోసం కలికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టిగా పని చేస్తేనే విజయం సాధించగలమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఏ ఎన్నికలు జరిగినా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని, ఎవరి గెలుపు కోసమైనా ఒకే రకంగా పనిచేస్తామని అన్నారు. తనతో పాటు అందరూ సమానంగా పైకి రావాలని ఆకాంక్షిస్తానని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చామని, పలు ఎన్నికల్లో మన అభ్యర్థులకు గెలిపించుకుని వారి ఉన్నత పదవులు వచ్చేలా కృషి చేశామన్నారు. తనతో పాటు అందరూ గౌరవించబడాలనే ఆలోచనతో ముందుకు వెళ్తానన్నారు. అయితే ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం విశ్వాసం చూపిస్తున్నారని, ఓట్ల కోసం వెళ్తే గౌరవించే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ మోసం చేసిన తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, మంథని ఎమ్మెల్యే ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఉండి రెండేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయక పోగా యువత భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేసిన దాఖలాలు లేవన్నారు. మున్సిపాలిటి పరిధిలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పించిన దాఖలాలు లేకపోగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఓ ఇండస్ట్రీ కూడా తీసుకురాలేదన్నారు. అలాగే తాము పోతారం లిఫ్ట్ కోసం ప్రతిపాదన చేశామని, తద్వారా మున్సిపల్ పరిధిలోని బన్నెచెరువు, శీలసముద్రంతో పాటు కన్నాల ప్రాజెక్టులో పుష్కలంగా నీళ్లు వచ్చి రైతులకు ఉపయోగపడుతుందని మొదలుపెడితే ఇప్పటి వరకు మంథని ఎమ్మెల్యే దాని గురించి ఆలోచన చేయలేదన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా మంథని మున్సిపాలిటీకి మానిఫెస్టో తీసుకువచ్చాడని, కానీ ఇప్పటి వరకు ఆ మానిఫెస్టో అమలు చేయలేదన్నారు. ఓట్లు వస్తేనే ఏ విధంగా వాడుకుంటారోననే విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కేవలం మంత్రి ఉన్నాడని, అధికారంలో ఉన్నామనే ధీమా తప్ప ప్రజలు విశ్వసించే పరిస్థితులు లేవన్నారు. మంథని రక్షించబడాలంటే ప్రజలు బాగుండాలంటే ప్రశాంతమైన వాతావరణం ఉండాలంటే మున్సిపల్ బీఆర్ఎస్ చేతుల్లో ఉండాలని ప్రజల్లో చర్చ జరుగుతోందని, ఆ దిశగానే ముందుకు సాగి విజయం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలి

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 20:**



రాజగోపాల్ పేట్ ఎస్ఐ వివేక్సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట్ ఎస్ఐ వివేక్ పాల్గొని వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రజలంతా సహకరించి సిద్దిపేట జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల స్వయంగా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అతివేగంతో వాహనాలు నడపడం, ఓవర్లోడింగ్తో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించి రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అలాగే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని స్పష్టం చేశారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక పోలీస్ సిబ్బంది, వాహనదారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి..జిల్లా కలెక్టర్

**ఓపి సమయంలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి**

**రోగులతో ఆసుపత్రి సిబ్బంది మెరుగ్గా ప్రవర్తించాలి**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, జనవరి-20(వుదయం ప్రతినిధి)**



ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించేలా మన పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో డ్యూటీ టైం లో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఫీడ్ బ్యాక్ అందుతుందని, ప్రతి డిపార్ట్మెంట్ పరిధిలో వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావడంతో పాటు డ్యూటీ టైం లో తప్పనిసరిగా డాక్టర్లు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు ఏ విభాగంలో తగ్గుతున్నాయో గమనించి రెగ్యులర్ గా రివ్యూ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు బాగా చూస్తారు అనే నమ్మకం సాధించాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది, వైద్యుల సెలవులను క్రమ పద్ధతులు వినియోగించుకోవాలని, అందరికి ఒకేసారి సెలవు మంజూరు చేయవద్దని అన్నారు.మన ఆసుపత్రిలో నర్సింగ్ , పారా మెడికల్, సెక్యూరిటీ సిబ్బంది రోగులు, రోగి సహాయకులతో వ్యవహరించే తీరు మర్యాదపూర్వకంగా ఉండాలని అన్నారు. మన సిబ్బంది ప్రవర్తన తీరు రెగ్యులర్ గా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో సమన్వయం చేసుకుంటూ ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి సేవలు పెరిగేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మందులో కొరత ఉండటానికి వీలు లేదని, వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే మందుల స్టాక్ కాకుండా ఇంకా ఏవైనా మందులు అవసరం ఉంటే ప్రతిపాదనలు అందిస్తే కలెక్టరేట్ నుంచి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వద్ద వైద్య పరీక్షలు అక్కడే నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చుకోవాలని అన్నారు. జిజిహెచ్ సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్,ఆర్ఎంఓ కృప బాయ్, డాక్టర్ రాజు,డాక్టర్ అరుణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌కు ప్రయోజనం చేకూర్చిన బీజేపీ



**కుత్బుల్లాపూర్, వుదయం ప్రతినిధి :** నిజాంపేట్ సర్కిల్ ప్రగతినగర్ వాసవి లేఔట్ లో విద్యా సంవత్సరం మధ్యలో బిల్డింగ్ సీజ్ చేసిన ప్రాథమిక పాఠశాలని వెంటనే తెరిపించాలని బిజెపి ప్రగతి నగర్ శాఖ ఆధ్వర్యంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ కమిషనర్ తో చర్చలు జరపగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే స్కూల్ రీ ఓపెన్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు బిజెపి నాయకులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా కమీషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీజేపీ ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ దృష్ట్యా అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్ బిల్డింగ్ ను సీజు చేయడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. రాజకీయాలకి అతీతంగా విద్యార్థులు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో బిజెపి పోరాటం చేయవలసి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



**అలంపూర్, వుదయం ప్రతినిధి:** గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఠాగూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను స్వీకరించి, పాఠశాల పరిపాలనను నిర్వహిస్తారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, మానిటర్లు వంటి బాధ్యతలను విద్యార్థులే చేపడతారు. దీని ద్వారా వారికి నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, క్రమశిక్షణ అలవడతాయి. స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులు పాఠశాల వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకుంటారు. ఉపాధ్యాయుల కష్టాన్ని అర్థం చేసుకుని, వారి పట్ల గౌరవం పెంచుకుంటారు. అలాగే నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమయపాలన, సహకారం వంటి విలువలు అభివృద్ధి చెందుతాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, భవిష్యత్తులో మంచి పౌరులుగా మారేందుకు దోహదపడుతుంది. అందుకే పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఒక విలువైన, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా సి.బి చరణ్, డిప్యూటీ డి ఈ ఓ గా బుషీరా, మండల విద్యాధికారి గా రోహిత్, హెచ్ ఎమ్ గా కె.శృతి, గణిత టీచర్ గా ప్రవీణ్, సోషల్ టీచర్ గా జస్వంత్, బయాలజీ టీచర్ గా సిద్దార్థ, పిఈ టి గా కె.అఖిల విధులను నిర్వహించారు. విద్యార్థులు టీచర్లను అనుకరిస్తూ పాఠాలు చెప్పడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు.

## క్రీడాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు



**నారాయణపేట టౌన్ , వుదయం ప్రతినిధి:** క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు అందిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో గత 3 రోజులుగా కొనసాగుతున్న 35వ సబ్ జూనియర్ ఖో ఖో క్రీడా పోటీలు మంగళ వారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఓబెదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూడు రోజుల పాటు ఎంతో అట్టహాసంగా కొనసాగాయని ఆయన తెలిపారు. క్రీడా పోటిలలో గెలుపు ఓటమి సహజం అన్నారు. ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహ పడవద్దని, మరోసారి గెలిచేందుకు పట్టుదలతో ప్రయత్నించాలని ఆయన సూచించారు. అలాగే గెలిచిన వారు ముమ్ముందు జరిగే పోటీల్లోనూ ప్రతిభ చాటాలి అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివా రెడ్డి, తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర స్పోర్ట్స్ ప్రెసిడెంట్, పాలమూరు స్పోర్ట్స్ ప్రెసిడెంట్ విలియమ్స్, డివైఈఓ వెంకటేష్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సిములు, తఖి, సర్ఫరాజ్ హుస్సేన్ అన్సారి, మాజీ ఏ.ఎం.సి.డైరెక్టర్, రిటైర్డ్ పి ఈ టి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి సీనియర్ పీడీలు నర్సిములు, రత్నయ్య బాలరాజు, సాయినాథ్, నరసింహ రెడ్డి, రవికుమార్, వెంకటేష్, రాజశేఖర్, మౌలాలి, వేణుగోపాల్, పర్వీన్, తిరుమలేష్ గణేష్, చక్ర వర్తి, హారిక దేవి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్**

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన బోయిన్పల్లి అల్లాజీ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోతేపల్లి గ్రామ సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించాడు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ శారదబాలయ్య గౌడ్, అశోక్ కుమార్, వావిళ్ళ కొండలు, ఎగిరిశెట్టి శివ, ఉడుత బాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ నర్సింగరావు**



**గద్వాల , వుదయం ప్రతినిధి :** తెలంగాణ సి.యం. కప్ 2025-26 క్రీడలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు సీఎం కప్ 2025-26 పోటీలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, తహసీల్దార్, ఎంఈఓ, పీఈటీలు క్రీడలను నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి, ఒక కమిటీని ఏర్పాటు చేయాలనీ సూచించారు. సీఎం కప్ 2025-26 షెడ్యూల్ ప్రకారం, గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు జనవరి 17 నుండి 22 వరకు, మండల స్థాయి/ మునిసిపాలిటీ స్థాయి పోటీలు జనవరి 28 నుండి 31 వరకు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 5 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 9 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 20 నుండి 23 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సి.యం కప్ 2025-26 క్రీడలలో భాగంగా గ్రామ పంచాయతీ క్లస్టర్ స్థాయిలో జనవరి 21 నుంచి 22, 2026 వరకు గద్వాల, ఆలంపూర్ నియోజకవర్గాల లో సీఎం కప్-202526 క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో జనవరి 21న గద్వాల నియోజకవర్గంలోని గట్టు, కె.టి.దొడ్డి, మల్దకల్ మండలాలలోను, ఆలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, వడ్డేపల్లి, రాజోలి, మానపాడు మండలాలలోను క్రీడలు జరుగుతాయని తెలిపారు. రెండవ దశలో జనవరి 22న గద్వాల నియోజకవర్గంలోని గద్వాల, ధరూర్ మండలాలలోను, ఆలంపూర్ నియోజకవర్గంలోని ఆలంపూర్, ఉండవెల్లి, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలలోను క్రీడలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ క్రీడల నిర్వహణలో క్లస్టర్ ఇన్‌చార్జీలు, పీడీలు, పీఈటీలు, పీటీఐలు సమన్వయంతో పనిచేసి క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో క్రీడా ఆసక్తి పెంచడానికి పెద్ద ఎత్తున క్రీడలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి క్రీడాకారుడు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్‌లైన్ కాపీతో పాటు ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాంశంలోనే పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9885479896, 9441590842, 9603996900 ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా అధికారి కృష్ణయ్య, ఎం.పి.డి.ఓ లు, ఏం.ఈ.ఓ లు, పి.ఈ.టి లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయు స్వామి కి ప్రత్యేక పూజలు



**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి , వు దయం ప్రతినిధి:** అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను వేదమంత్రాలతో ఆశీర్వదించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ , మాజీ సర్పంచులు ఆనంద్ కుమార్, భూపతిరెడ్డి, మార్కెట్ చైర్మన్ సంజీవ్ యాదవ్, రమాకాంత్, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

## మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి, పటాన్చెరు :** మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయనీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పటాన్చెరు డివిజన్ పరిధిలోని హజ్రత్ మురాద్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు లియాకత్ అలీ, మొయిన్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి దిశగా భారత్






**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, కొల్లూరు :** నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్‌లో దేశ అభివృద్ధికి దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రామచంద్రపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన-2026 ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి తన విజ్ఞానం, ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అనుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఇది కేవలం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల వరకు విస్తరించాలన్నారు. ఈ తరహా సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ప్రతి ఎగ్జిబిట్‌ను పరిశీలించి, నేర్చుకుని, అనుభవం పొందాలని సూచించారు. నేటి విద్యార్థులు చేస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి భారతదేశానికి మార్గనిర్దేశం చేసే గొప్ప శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్నుగా నిలుస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకుని మరింత ఎదగాలని సూచించారు.

విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ, ఎస్సీఆర్టీ, విఐటిఎం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండివిడ్యువల్, గ్రూప్, టీచర్లకు సంబంధించిన 199 ఎగ్జిబిట్లు, అలాగే 24 ఎన్జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, ప్రతిరోజూ సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, జూరీ సభ్యులు,డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గైడ్ టీచర్లు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్ పై శిక్షణ



**సంగారెడ్డి జిల్లా, రుద్రారం :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జనవరి 19 నుంచి 23 వరకు 'ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, ఆటోమేషన్' పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు వాస్తవప్రపంచ సెన్సార్ ఇంటర్ ఫేసింగ్ ను ఆచరణాత్మకంగా నేర్చుకుంటున్నారు. స్మార్ట్ ఎనర్జీ మానిటరింగ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ గేట్ వే సొల్యూషన్స్ వంటి అప్లికేషన్లను అభివృద్ధి చేయడంలో ఈ నైపుణ్యాలను ఉపయోగిస్తారు. అంతేగాక, జాతీయ విద్యా విధానం 2023కు అనుగుణంగా పాఠ్యాంశాలను మెరుగుపరచడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ఆవిష్కరణలపై నైపుణ్యంఆధారిత విద్యకు ఈ శిక్షణ ఉపకరించనుంది.

బెంగళూరులోని పైటెక్ టెక్నికల్ మేనేజర్ గోపాల్, ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ హరీష్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఈఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు ఇందులో చురుకుగా పాల్గొంటున్నారు.

పైటెక్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, డాక్టర్ పి.వి. రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# ప్రకృతి ప్రేరణతో అద్భుత డిజైన్లు

**ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ ప్రభాత్ కుమార్**



**సంగారెడ్డి జిల్లా, రుద్రారం :** ప్రకృతి, భౌతిక శాస్త్రం నుంచి ప్రేరణ పొందిన ఆప్టిమైజేషన్ సూత్రాలు తక్కువ ఖర్చుతో కూడుకున్న, సమర్థవంతమైన నిర్మాణ డిజైన్లకు దారితీస్తాయని ఐఐటీ హైదరాబాదులోని మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'టోపాలజీ ఆప్టిమైజేషన్: సిద్ధాంత, ఆచరణ' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.

ఇంజనీరింగ్ డిజైన్, దాని సైద్ధాంతిక పునాదులు, ఆచరణాత్మక ఔచిత్యాన్ని డాక్టర్ ప్రభాత్ వివరించారు. ఏరోస్పేస్, ఆటోమోటివ్ ఇంజనీరింగ్ లో వాస్తవప్రపంచ వినియోగాన్ని కూడా ప్రస్తావించడంతో పాటు, తగ్గిన పదార్థ వినియోగం, తక్కువ కార్యాచరణ ఖర్చులు, మెరుగైన సౌందర్యం అవసరమన్నారు.

ప్రఖ్యాత ఇంజనీర్ రాబర్ట్ లె రికోలైస్ ను ఉటంకిస్తూ, 'నిర్మాణ కళ అనేది రంధ్రాలను ఎక్కడ పెట్టాలో తెలుసుండాలని' డాక్టర్ ప్రభాత్ వ్యాఖ్యానించారు. ఇది నిర్మాణ పనితీరులో మెటీరియల్ లేఅవుట్, కనెక్టివిటీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుందని చెప్పారు.

కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వడాల అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నికుల్ జాని వందన సమర్పణ చేశారు.

## జ్ఞాన సరస్వతి సన్నిధిలో గోవృషభ కళ్యాణం

**నాగర్ కర్నూల్, వుదయం ప్రతినిధి :** శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం నాడు దేవాలయంలో గోవు,వృషభ కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ వేద అర్చకులు,ప్రవీణాచార్యులు,గోపాలాచార్యులు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన మిడిదొడ్డి పాండురంగయ్య,వరలక్ష్మి దంపతులచే గోవృషభ కళ్యాణాన్ని వేదమంత్ర చరణాల మధ్య నిర్వహించారు. సర్వ దేవత రూపం గోవు అని, గోవృషభ కళ్యాణం చేయడంతో పాడిపంటలు,భోగభాగ్యాలు, అష్టాఐశ్వర్యాలు,సర్వ కార్యసిద్ధి ప్రాప్తి లభిస్తుందని అన్నారు. కళ్యాణంలోపాల్గొన్న, చూచిన విశేష పుణ్య ఫలితం భక్తులకు దక్కుతుందని అన్నారు.తెల్లవారుజామున అమ్మవారికి విశేష ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.గణపతి పూజ,నవగ్రహ పూజలతో పాటు ప్రత్యేకంగా నవగ్రహ హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ప్రధానకార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,కమిటీ సభ్యులు దొడ్ల ఇందుమతి, బాలస్వామి,మిడిదొడ్డి శివ శంకర్,లగిశెట్టి వరలక్ష్మి,సోమశిల శారదమ్మ,రవికుమార్, భూపాల్ రెడ్డి,అలంపల్లి శివకుమార్,జటప్రోలు నవీన్ కుమార్,వివిధ ప్రాంతాల నుండి వచ్చినా భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ సేవ కార్యక్రమాలు ప్రశంసనీయం



**అలంపూర్, వుదయం ప్రతినిధి:** గ్రామాలను దత్తత తీసుకొని ఎస్బిఐ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. మంగళవారం ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి స్వగ్రామం మానవపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా ఎస్బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో చేపట్టిన గ్రామ సేవ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎంపీ మల్లు రవితోపాటు, ఇతర అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఎంపీ మల్లురవి మాట్లాడుతూ ఎస్బిఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి స్వగ్రామం పెద్ద పోతులపాడుతో పాటు చుట్టుపక్కల మరో నాలుగు గ్రామాల్లోనూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్బిఐ దేశంలో అన్ని బ్యాంకుల్లో కెల్లా నెంబర్ వన్ గా వెలుగు పొందుతోందని అలాంటి బ్యాంకుకు ఈ గ్రామ వాసి చైర్మన్గా ఉండడం గర్వకారణం అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ఎస్బిఐ ప్రజల ఆదరాభిమానాలు పొందిందని పేర్కొన్నారు. తన స్వగ్రామంలోనూ ఎస్బిఐ ఫౌండేషన్ గ్రామ సేవ కార్యక్రమాలు ప్రారంభించాలని ఎంపీ ఈ సందర్భంగా కోరారు. ధరూర్, ఎర్రవల్లి చౌరస్తాలో కొత్తగా ఎస్బిఐ బ్రాంచ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వనపర్తి లో ఎస్బిఐ రీజనల్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని చైర్మన్ అడిగితే ప్రభుత్వానికి నివేదిక పంపామని, త్వరలోనే రూ.25 కోట్ల విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ పెద్దపోతులపాడు, చిన్న పోతులపాడు, చెన్నిపాడు, బొంకురూ, గోకులపాడు గ్రామాల్లో ఎస్బిఐ ఫౌండేషన్ రూ. 4 కోట్లు వెచ్చించి విద్య, వైద్య, ఇతర రంగాల అభివృద్ధికి కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. అక్షరాస్యతలో వెనుకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఎస్బిఐ చైర్మన్ గా ఎదిగిన శ్రీనివాసులు శెట్టిని ఆదర్శంగా తీసుకొని ఇక్కడి యువత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పెద్దపోతులపాడు గ్రామంలో పాఠశాల అభివృద్ధితోపాటు స్థానిక యువత ఆర్మీ, పోలీస్ ఉద్యోగాల్లో ప్రతిభ చాటేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించేందుకు రూ.12 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎస్బిఐ తెలంగాణ రాష్ట్ర సిజిఎం రాధాకృష్ణన్ మాట్లాడుతూ చైర్మన్ స్వగ్రామంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని ప్రాంతాల్లో ఎస్బిఐ ఫౌండేషన్ తన సేవలను విస్తరిస్తుందని అన్నారు. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం ఎస్బిఐ చైర్మన్ చెల్లా శ్రీనివాసులు శెట్టి సందేశాన్ని, పెద్ద పోతుల పాడు, చెన్నిపాడు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వీడియోలను ఎల్ఈడి తెరపై ప్రదర్శించారు. అంతకుముందు పెద్ద పోతులపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అతిథులు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి కల్నల్ సంతోష్ బాబు యువ శిక్షణ కేంద్రంలో క్రీడలు, ఇతర అంశాలపై శిక్షణ తీసుకుంటున్న యువతతో అతిథులు మాట్లాడి గ్రూప్ ఫోటో దిగారు. మొబైల్ పశువైద్య ఆరోగ్య సేవలందించే శాలిహోత్ర ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని, వ్యర్థాల సేకరణకు వినియోగించే స్వచ్ఛత సాథీ వాహనాన్ని అతిథులు ప్రారంభించారు. అనంతరం చెన్నిపాడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లను అతిథులు ప్రారంభించారు. అక్కడి విద్యార్థులకు ఎస్బిఐ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. బహిరంగ సభలో పలువురు పేద విద్యార్థులకు ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, భవిష్య భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజింగ్ ట్రస్టీ హరిప్రసాద్, ఎస్బిఐ ఫౌండేషన్ సీఈవో స్వపన్ ధర్, ఫౌండేషన్ అధ్యక్షుడు జగన్నాథ్ సాహో, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సునీత తనం, భవిష్య భారత్ డైరెక్టర్ హేమంత్ కుమార్, గ్రామ సేవ కోఆర్డినేటర్ సిద్ధ లింగేష్, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థులకు అండగా మేమున్నాం




- బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ
- 19 మంది విద్యార్థుల వ్యక్తిగత
- ఖాతాలో స్కాలర్షిప్ల డిపాజిట్..
- అనాథ విద్యార్థులకు సామూహిక ఘనంగా పుట్టినరోజు వేడుకలు..

**నాగర్ కర్నూల్, వుదయం ప్రతినిధి :** తల్లి,తండ్రి లేని అనాధ విద్యార్థులకు బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ అండగా నిలబడింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు ఫంక్షన్ హాల్ లో మంగళవారం బాలవికాస ఆధ్వర్యంలో తల్లితండ్రి లేని అనాధ విద్యార్థులకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగర్ కర్నూల్ బిజినపల్లి మండలాలలోని 19 మంది విద్యార్థులకు ఒకే వేదికపై కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు చేశారు.

దాదాపు 600 మంది మహిళలు స్వచ్ఛందంగా హాజరై తమకు తోచిన విరాళాలు ఇచ్చి తల్లిదండ్రులు లేని అనాధలకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. దీంతోపాటు ఒకటి నుంచి డిగ్రీ చదువుతున్న అనాధ విద్యార్థులకు 3 లక్షల 50 వేల రూపాయలు స్కాలర్షిప్లను విద్యార్థుల వ్యక్తిగత అకౌంట్లో బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో డిపాజిట్ చేశారు.

ఈ స్కాలర్షిప్ ద్వారా విద్యార్థులు తమ కావాల్సిన బుక్స్ కానీ డ్రెస్సులు కానీ సమకూర్చుకోవచ్చని చెప్పారు. మాకు ఎవరు దిక్కు అని అనాధ విద్యార్థులు దిగులు చెందకూడదు అని మేమున్నామంటూ భరోసా ఇస్తూ బాలవికాస సంస్థ వారికి సామూహిక పుట్టినరోజు వేడుకలు అందరి సమక్షంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఆహ్లాదకరంగా నిర్వహించి విద్యార్థుల ముఖంపై చిరునవ్వులు చూశారు. అలాగే విద్యార్థులకు గ్రాసారీ కిట్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇషా హాస్పిటల్ డాక్టర్ యోజిత. రేడియాలజిస్ట్ రాధిక. డాక్టర్ జగదీశ్వర్. పంచాయతీ రాజ్ ఇంజనీర్ పరశురాములు హాజరై, బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ బాధ్యులు లత, హేమలత, రామేశ్వరి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.